# యౌవనరేఖ

రచన: "శర్మ"

రాత్రి ఆరుబయట డాబామీద పడుకున్నాం. పాలవెన్నెలలో తెల్లని మబ్బుతునకలను తారాశశాంకులకు చాందినీగా కడుతున్నాయి. చల్లని జ్యోత్స్నరేఖలు హాయిని గొల్పుతున్నాయి. సెకండు షో "దోసితారే" సినిమాకు వెళ్ళివచ్చాం. వచ్చి చాలా సేపయినా యింకా మనస్సు సినిమా ధ్యాస మీదనే వుంది. ఇంటి యెదురుగుండావున్న గోడగడియారం టంగ్‌మని ఒకటికొట్టింది. నిద్ర రావటల్లా. వెన్నెలలో మాధుర్యం విడిచిపెట్టలేనంతగా వున్నా కళ్ళు బరువుగా వున్నాయి. కాని కునుకువస్తే ఒట్టు. మనస్సు దేన్నో పట్టిలాగుతోంది. ప్రగాఢంగా ఆకర్షితమైయుంది.

నా మంచంప్రక్కనే మా నాన్న పడుకొన్నాడు. ఆయన తర్వాత మా మామయ్య ఇద్దరూ గురకపెడుతూ కుంభకర్ణుడికి టెలిఫోన్ యిచ్చారు. తర్వాత మా అమ్మా వాళ్ళు. మా అమ్మ యెపుడూ కంటినిండా నిద్దర వుండదో అని గోలపెట్టేదల్లా యివాళ సుషుప్తిలోవుంది. మా మామయ్య భార్య—అంటే—మా అత్తయ్య అది మరేమన్నా జబ్బో ఏం గోలో ఎప్పుడూ మన్నుతిన్న పాములాగా వుంటుంది. ఇహ నిద్రసంగతి చెప్పఖర్లా. మొద్దునిద్రే! ఆ తర్వాత సుశీల. సుశీల మా మామయ్యకూతురు ఏకైకబిడ్డ పరిణీత.

సుశీల వాలుజడలో నిండుగా వికసించి, విచ్చుకున్న మల్లెపూల సువాసనలు మైమరపింపచేస్తున్నాయి. దానికి 18 వసంతాలు గడిచినాయి. పెళ్ళీ పేరంటం అన్నీ అయినాయి అది మినహా. అన్నీ జరిగివుంటే ఒకరిద్దరి బిడ్డలకు మాతృశ్రీ కావలసింది కూడా. మా తమ్ముడు అక్షరాభ్యాసంకు రమ్మని వ్రాస్తే వచ్చారు.

నిద్ర పట్టించుకుందామని కళ్ళుమూసినా రెప్పలు వాలటల్లా. ఎందుకనో మాటిమాటికి సుశీలవైపుకే మనస్సులాగుతోంది. దృష్టులను మరల్చుతోంది. ఆలోచనలను రెచ్చగొడుతోంది. మనోవీధిలో - హృదయసీమలో అశాంతిని రెచ్చగొట్టి రేకెత్తిస్తోంది. తెల్లని పరిధానం ధరించిందల్లే వుంది వెన్నెల తెలుపులు కలిసిపోయింది. ఆ మైమరచి సుఖకాంతులను ఆశ్రయించి సౌఖ్యంగా నిద్రపోతున్న సుశీలవైపు చూస్తుంటే ఈర్ష్యాసూయలు వుదయిస్తున్నాయి. "అబ్బ! అంత నిద్ర ఎందుకు" అని నాలో అవ్యక్తమైన భావన అటూ యిటూ తిరిగి కలవరపెడుతోంది. ఏదో బాధ — కాదు బాధిస్తున్న భావన. ఆ భావన సుశీలవైపు చూచినప్పుడల్లా యితరశక్తులతో ఉద్దీపితమై, రూపం పొంది, మనస్సులో సంఘర్షణ పడుతోంది. కాని అన్నిటికీ మించినదేదో ఆ భావాన్ని మెడపట్టుకుని వెనక్కులాగుతోంది. ఉద్రిక్త ప్రవాహంలో సర్వేంద్రియాలు గిజగిజలాడి తన్నుకుంటున్నాయి. నా మనస్సు నాకు స్వాధీనంలో వున్నట్లేవుంది — అంతలోనే లేనట్లే వుంది.

అసలు సుశీల మొదటినుంచీ నామీదే ఆశపెట్టుకుంది. నేను శలవుల్లో ఎప్పుడన్నా వాళ్ళవూరు వెళ్ళినప్పుడల్లా "బావా! నన్ను మర్చిపోకు" అని చెప్పుతూ వుండేది. నేను "చదువుకానీ! తర్వాత గదా!" అని సమాధానపరుస్తూ కాలం వెళ్ళబుచ్చా. అపుడు ఏదో మాటవరుసకి తప్పించుకోవాలని అన్నానేగాని నిజానికి చేసికోటం యిష్టమో లేదో నాకే తెలియదు. బి. ఏ., సెకండు యియర్ చదువుతున్నా. ఆ సంవత్సరంలోనే సుశీల పెద్దమనిషైంది. ఇంకా సంవత్సరపు పరీక్షలు పట్టుమని పది రోజులలో పడ్డాయనగా మామయ్య సంప్రదింపుల కోసం వచ్చాడు. "బావా! ఇప్పటికే పెద్దమనిషైన పిల్లను యింట్లో అవివాహితగా అట్టేపెట్టుకొన్నందుకే తల వంపుగావుంది. ఈ ఒక్క ముహూర్తంకూడా దాటేనా అంటే యిక వీలుచిక్కదు. దిక్కుమాలిన మూఢమికూడా ప్రవేశిస్తుంది. తర్వాత అసలే పడదు. నా మాట విని ఆయిన సంబంధం జారవిడువకుండా వేరేమాటనక ఒప్పుకోవలసింది" అని మా నాన్నను ప్రాధేయపడి అడిగాడు. "పెద్దమనిషైన పిల్లను చేసికొంటే ఏకంగా కాపురానికి కూడా వస్తుంది. ఈ జంఝాటమంతా మా కోడలికి ఒప్పచెప్పి నేను రెస్టు తీసికొంటా. నా ప్రాణం కాస్త కుదుటబడుతుంది" అని అపుడపుడూ మా అమ్మ అంటూండేదల్లా మా మామయ్యమాటలు విని "మాయిష్టం ఏముంది? ఇష్టాయిష్టాలన్నీ వాడిచేతిలో వున్నాయి. చేసుకునేవాడికి, చేసేవారికీ యిష్టమయితే మా యిష్టం ఒక లెఖ్ఖలోదా. వాడినే అడుగు" అని నామీద తోసిపారేసింది. మానాన్నకూడా అట్లాగే అన్నాడు. ఎకనామిక్స్ చదువుతున్నానే గాని యీ సంభాషణ అంతా వినబడుతునే వుంది. మనస్సుఅంతా సుశీలమీద మగ్నమైయుంది. ఎంత లావణ్యంగా, యౌవనరేఖతో మిసమిసలాడుతూ అందాలు చిమ్ముతూ వుందో మనస్సులో ఊహాచిత్రాలు చిత్రిస్తున్నా. ఊర్వశీ, దమయంతులను పోలికలో పోటీకి పెడుతున్నా. మామయ్య యిష్టప్రకారం జరుపుతే లెఖ్ఖకి పరీక్షలు వారం రోజులలో వుంటాయి. ఆయన అంతగా పట్టుపడి ప్రాధేయపడి అడగటంలో కూడా తగిన కారణాలు లేకపోలేదు. ఈ సంవత్సరానికి యిదే మంచి ముహూర్తం. ఇది దాటితే మాఘ మాసంవరకు వుండాలి. నేను అన్నీ

లోచించా. మా అమ్మ, నాన్నలను సంప్రదించి చదువుకుంటున్న నా దగ్గరకు వచ్చి "ఏరా" అని ప్రశ్నార్థకంగా చూచాడు. "రేపుదయం మాట్లాడుతాలే" అన్నా.

"ఎంత చెడ్డా బి. ఏ., చదువు, ఇది కాస్తా నోట్లో దుమ్ముకొట్టుకుంటినా అంటే మా నాన్నచేత చెప్పుదెబ్బలు, అవాకులు చెవాకులు ఖాయం. ఈసడింపులు, ఛీత్కారాలు, సూటిపోటిమాటలు యింటిల్లిపాదీ చేత తప్పవు. తోటివాళ్ళంతా పై చదువులు చదువుతుంటే నేను దేభ్యమల్లే వుండాలి. అపుడు పెళ్ళాం ఏమీ అక్కరకురాదు. పై పెచ్చు భగవంతుడా ఎందుకు చేసికొన్నానురా అని ఏడవాలి. ఎందుకొచ్చిన గుదిబండ" అని ఆలోచించా. "లోకనింద దుస్సహమూ, దారుణమూ అన్నమాటనిజమే. మరి నామాట కూడా చూడాలి గదా! ఇన్నాళ్లూ ఓపికపట్టినవాడవు యీ ఒఖ ఏడాది కూడా ఓపికపట్టు. నేనూ గట్టెక్కుతాను. పడిన శ్రమ పంటకొస్తుంది" అని మరునాడు ముఖం కడుక్కొంటూ చెప్పేశా. "ఒఖ రోజులో పోయేది ఏముందిరా?" అన్నాడు ఆశగా. "ఒఖరోజుఅయినా అరరోజైనా వ్యర్థం చెయ్యదగ్గదైంకాదు యిది. ఇపుడు మెసలటానికి వీల్లేకుండా వుంది. నువ్వు వేరే అనుకోక యిదే నా తుదిమాటగా స్వీకరించు" అని ఆ ఆశనుకూడా తుడిచిపారేశా. భోంచేసి 11 గంటలకు కాలేక్కి వెడుతూ "అంతేనా" అని కాల్లోంచి కూడా అడిగాడు. "అంతే" అన్నా. మామయ్యకు కోపంవచ్చిన సంగతి స్పష్టం. కాని నేనేమీ చెయ్యలేను. సుశీలకు విషయాలన్నిటిని విస్పష్టముచేస్తూ ఒక వుత్తరం వ్రాద్దామనుకున్నా గాని అదనుపడలా.

దరిమిలాను సుశీల పరిణీత అయింది. మామయ్య స్వయంగావచ్చి పిలవని కారణంచేత మా అమ్మకాని, మానాన్నగాని ఎవరూ వెళ్ళలా. పరీక్షలరోజులు కావటంచేత నేనసలే యిల్లు కదలలా. జరిగిన సంగతి యిది.

ఆకథ అంతా స్మృతిపథంలో చిత్రసీమ అయి స్ఫురణకు వస్తోంది. గడచిన చరిత్ర అంతా మనస్సులో ఉవ్వెత్తున తరంగాలతో ప్రవహిస్తున్న నిర్ఝరివలె మెదులుతోంది. కొబ్బరిచెట్లగాలి రయ్‌మని ఊపేస్తోంది. సుశీల వాలుజడలోని మల్లెచెండు సువాసనలు గుత్తులు గుత్తులుగా వచ్చి మనస్సును, హృదయాన్ని మారిపించి, ఆనందంతో నృత్యం చేయిస్తున్నాయి. నాలో ఆత్రత, ఆరాటం, అభిలాష గాఢమై, ప్రగాఢమై, ద్విరుక్తమయినాయి. భావమాటల పరుగులు ఎక్కువైంది. హృదయం ఆలోచనలకు, తలంపులకు అమృతమథనమైంది. సుశీలను లేపాలను వాంఛ దృఢతరమైంది. ఆమె పాలబుగ్గలమీద — కాదు — వెన్నెల రేఖలకు ధగధగ మెరిసిపోతున్న తరుణ చెక్కిళ్ళమీద చిలికి గాఢపరిష్వంగంలో ముంచెత్తి ముద్దులవర్షం కురిపించి ఆనందసీమలో విహరింప చేయవలయుననే కోరిక అధికమైంది. ఉత్సాహం, అభిలాష, ప్రగాఢవాంఛ జోరున ఘోషించే సముద్రంలా పొంగిపోతున్నాయి. ఆ హోరులో—ఘోషలో మంచిచెడ్డలు, లోకం, నాన్నా అమ్మా కుటుంబం వంశ గౌరవం మొదలయిన సంఘసమస్యలు అన్నీ ముంచెత్తబడి మునకలు వేయబడుతున్నాయి.

చప్పునలేచి, ఉద్రేకఉద్వేగాలతో వూగులాడుతూ, పులకితుడనై సుశీల మంచందగ్గరికెళ్ళి "సుశీ!" అని తట్టిలేపా అటూ ఇటూ చూశా. ఎవరన్నా చూస్తున్నారేమో అని. అంతా గాఢనిద్రలో వున్నారు. "ఎవరు! బావా!" అని "ఇదేమిటి?" అని నిద్రకళ్లను నలుపుకుంటూ ప్రశ్నించింది. "ష్" అని నోరుమూసి "ఇట్లారా" అని సౌంజ్ఞచేసి మేడమెట్లుదిగి తోటలోకి తీసికెళ్ళా. సుశీలకు నాపై ఎంత అనురాగం, ఆత్మీయత, అచంచలప్రేమ వున్నాయో యిన్నాళ్ళూ ఎంత గుప్తంగా నిధానమై వున్నాయో మేడమెట్లు దిగివస్తున్న నాకు స్ఫురించింది.

తోటఅంతా నిశ్శబ్దంగా ప్రశాంతంగా వుంది. తోటగుమ్మం గడియవేశేశా. మధ్య మధ్య శకుంతలాల కిచకిచలు వినిపిస్తూ నిశ్శబ్ద నిశీథిని సూచిస్తున్నాయి. వెన్నెలతో తోపంతా పాలరాతి పలకలచేత పరుపబడినట్లుంది. నక్షత్రాలు మెర మెర మెరుస్తూ మిల మిల లాడుతున్నాయి. చంద్రుడు మబ్బులతో పందెంవేస్తూ పరుగులుతీస్తున్నాడు. గాలి ఆహ్లాదపరుస్తూ, మనస్సును తేలికపరుస్తూ నెమ్మదిగా వీస్తోంది. కొలనుదగ్గరకు తీసికెళ్లా.

గట్టున కూర్చున్నాం. మధ్యమధ్య పిల్లమీనములు గంతులేస్తూ నీళ్ళను చిందింప చేస్తూన్నాయి. కీచురాళ్ళు మామిడి పొదళ్ళలోంచి, వృక్షజాలంలోంచి గీ ధ్వనులుచేస్తున్నాయి. అంత అర్ధరాత్రిఅయినా ఎక్కడినుంచో కిన్నెరకన్యవలె కోకిల కూ అని మధురస్వరాలు చేసింది. ఒడ్డుకు విరిగి కొట్టుకుంటున్న తరంగమాలికలలో చంద్రబింబం బహురూపాలలో ప్రతిఫలిస్తోంది. ప్రకృతి అంతా రమణీయంగా, రంజితంగా, ప్రఫుల్లంగా వుంది. మనస్సు కలవరాలకు కల్లోలాలకు దూరమై ఆనంద అనుభూతికి యీ తోపులో స్వర్గసీమకు వచ్చినట్లుంది.

ఇంతవరకూ సుశీల మాటన్నా మాట్లాడలా. "సుశీ! కోపమా" అన్నా. "ఎందుకు కోపం?" అని సానుభూతిగా అన్నది. నడుంచుట్టూ చేతులుపోనిచ్చి పెనవేసి బిగించి


## ఓట్టో లీలా సెంటు

ఎల్లప్పుడును మీరు మనస్సంతోషముగా ఉండవలయునన్న మా సెంటును వుపయోగించవలయును. మీరు ఎన్నో సెంట్లను చూచియుందురు. ఈ సెంటును మీరు కొంచం చేతిగుడ్డకైనను, షర్టుమీదనైనను పూసిన మీరు ఆనందించుటయే గాక మీ ప్రక్కనవుండువారందరు వాసన చూచి ఆనందింతురు. ఒకతూరి తీసి వాడినవారికి దీనిగుణము తెలియును.

డ్రాము బాటిలు 1-కి రూ. 1—0—0.

ధనలక్ష్మి అండ్ కో.,

సౌకారుపేట, మదరాసు-1.

హృదయానికి హత్తుకున్నా. "నా సుశీ నా ప్రణయిని" అని అనుకొన్నా. చెక్కిళ్ళపై ముద్దులవర్షం కురిపించా. లాలిత్యమైన ఆ హస్తాలతో నా హృదయానికి శాంతి కలుగజేశా. ఒకసారి ఆనంద మనోద్యానవనంలో పుష్పపాన్పులపై శయనించినట్లయింది. "సుశీ! కొలనులో స్నానంచేద్దామా" అన్నా "ఇపుడా, ఇంత అర్ధరాత్రా?" అన్నది ఆశ్చర్యంగా. "ఏం! చలీ వలీ లేదుగా" అని నేనే ఆమె జాకెట్ గుండీని తీశా. సుశీ కాదనలేకపోయింది. పండువెన్నెల ఆ కొలనును అమృతతటాకంగా మార్చుతుంటే, వెండికిరణాలు మినుమినులాడే సుశీలదేహంపై నర్తనం చేసి ధవళకాంతులతో ధగధగలాడిస్తుంటే, ఆమె మధురదరహాసాల కిల కిలలు తోట అంతా ప్రతిధ్వనించి మృదుగాన మాధురిని విరజిమ్మినట్లుగా వినిపిస్తుంటే నేనూ సుశీ ఒకళ్ళపై నొకళ్ళం నీళ్ళు చిందిస్తూ, వినుదుతూ చాలాసేపు జలక్రీడలు చేశాం. స్నానం చేసిన శరీరంనుంచి నీటిబిందువులు ముత్యాలలాగా మెరుస్తూ క్రిందికి జారుతుంటే ఆమె నిజంగా రతీ సుందరిలాగా, అప్సరసకన్యలాగా, స్వర్గధామంలో నాట్యకర్త్రి అయిన ఊర్వశీభామినివలె నాకళ్ళకు కనిపించింది. స్నానాలుచేయటం అయినతర్వాత ఒళ్ళు తుడుచుకొని తోటలోకి చెట్టాపట్టాలు వేసికొని నడచి ఏపుగా పచ్చగడ్డి ఒత్తుగా పెరిగి పక్కవలె వుండటానికి అనువైన చోటికి వెళ్ళాం.

గడ్డి మెత్తగా మృదువుగా వుంది. మా బట్టలు వాటిపై పరచి పడుకున్నాం. వెలవెలలాడే వెన్నెలలో జారిపోతున్నాయి. మధ్యమధ్య నల్లమబ్బులు వచ్చి చంద్రుడిని కప్పేసి తాత్కాలిక అంధకారాన్ని, పేచీ కట్లను అవధింప చేస్తున్నాయి. అందులోను అందం అనుభవించదగిన ఆనందం యిమిడి వుంది. ప్రకృతిని అర్థంచేసికొనే ప్రతిఉదాత్త హృదయానికి ప్రకృతి ఒనర్చే ప్రతిచేష్టా, చర్యరసైకంగానే రమ్యంగానే అగుపిస్తాయి. నల్లని పట్టువలువపై జరీపువ్వుల్లాగా నక్షత్రాలు మిలమిలలాడుతూ ఆకర్షణీయకంగా వున్నాయి.

"సుశీ" అని గాఢంగా ఆమెను హృదయానికి వొత్తుకున్నా. నా ప్రేమమూర్తి, ప్రణయదేవత వలపుకత్తె. అంతేగాదు ఆమె నా జీవితానికి విషాద అగాధాల్లోకి దింపకుండా ఆనందం అంటే ఏమిటో నేర్పిన జీవితేశ్వరి జీవనరాణి. హృదయాన్నే గాదు—జీవితాన్నే కాదు—ఇహలోక ప్రపంచాన్ని అంతా మరచి ఏదో ఆనందసీమలో ప్రేమ జీవులమల్లె మధుశ్రీ కోసం పువ్వు పువ్వుకు వెళ్ళి వెదకి ఆస్వాదించి బ్రతికే తుమ్మెద దంపతులవలె, వెన్నెల మధువునుగ్రోలి జీవయాత్ర సలుపుతూ నదీ సైకతాల్లో స్వేచ్ఛా విహారాలు సలిపే చకోర శకుంతాలవలె వున్నట్లు తోచింది. ఏవేవో మధురవూహలు తీయని తలంపులు మనస్సును మధువును గ్రోలినట్లు చేస్తున్నాయి, ఎన్ని చిలిపిచేష్టలు చేసినా, ఎన్నిముద్దులు పెట్టుకొన్నా సుశీ ఆ అనటంలా వూ అనటంలా. ఈ భూమి నీతి, అవినీతి, సంఘం, సంసారం, పెళ్ళి, బంధువులు అనే ఆలోచనే లేదు. ఆనందోద్రేకంతో కొట్టుకునే మా హృదయాలధ్వని తప్ప ఇంకేమీ వినిపించటల్లా. సుశీల విడిచే వెచ్చని నిట్టూర్పులు, అలసటభారంతో ఒడుగుతూ విడిచే నిశ్వాసపు ఆవిరులు తప్ప యింకేమీ చెవికి ఎక్కటంలేదు. తారామండలంలో చుట్టూ మేఘాలు, నక్షత్రాలు పారాకాస్తుంటే వెండివెన్నెల పువ్వులతో కట్టిన చాందినీ పందిలి మంచంపైనుంటే మేం ఆనందరాత్రి గడుపుతున్నట్లుంది. ఎంత శాంతి, ఆనందంగావుంది. ఆమె హృదయం లోంచి మధురగాన నిర్ఝరిని విరజిమ్మే వీణా తంత్రుల క్వాణం వినిపిస్తోంది. నా పంచేంద్రియాలలోని ప్రతినాడీ, అణువూ ఆమె మంత్రశక్తికి, సౌందర్యశ్రీకి అంకితమై తాళంవేస్తున్నట్లుంది. నూతనశక్తి, శాంతి నాలో ప్రదీప్తియై వెలుగుతున్నట్లుం. నల్లని వృక్షాల కీనీడల కారుమబ్బుల తాత్కాలిక కదలికలో లోకపు నిర్జీవత్వాన్ని బుజాచేస్తూ మా ఏకాంతాన్ని ప్రగాఢపరుస్తున్నాయి. ఆనందం, తృప్తి ప్రతినాళంలో ఉబికి పెల్లుబై ఉద్వేగంతో పొంగి పొరలుతోంది.

*   *   *

ప్రాక్ శదిన ఉషస్సు ఆకాశమండలాన్ని సువర్ణకాంతులతో అలంకరించి సుషుప్తిలోంచి లోకాన్ని మేల్కొలుపుతుంటే నేనూ - సుశీ తోటలోంచి వచ్చి మామూలుగా డాబామీద పడుకొన్నాం. అప్పటికి ఎవరూ లేవలా.

క్రమంగా బాగా తెల్లారింది. కాలకృత్యాలు - కాఫీలు - భోజనాలు అన్నీ అయినాయి. అప్పటికి 10 దాటింది. 11-45కు బండి. మామయ్య హడావుడిగా వున్నాడు. ప్రయాణం తొందరలో మా తమ్ముడు ఒక జట్కా తెచ్చాడు. జట్కాలో ఎక్కారు సుశీ తండ్రీ. "ఏమోయ్ స్టేషన్ దాకా వస్తావా?" అన్నాడు మామయ్య నవ్వుతూ. అసలు అంతకుముందే ఎట్లాగూ వెడదాం అనుకున్నా కనక అనటంతడవుగా టాంగాలో ఎక్కా. సుశీ మాట్లాడలా. రాబర్ట్‌సన్ పేట స్క్వేరు దాటి జట్కాపోతూంది. బావా, మేనకోడలు వరుసఅయి ఆత్మీయులమయినా నాతో సుశీ మాట్లాడదేం? పలుకరించనయినా పలుకరించదే? పోనీ మాట్లాడకపోయినా అంతకన్న తుల్యమయిన మధురదృష్టి నాపై సారించచ్చుగా. అంత ముద్దసిగ్గయితే మృదువైన క్రీగంటితో సంభాషించచ్చుగా? గడచినరాత్రి అనుభవానికి కోపంవచ్చిందా? అవమానం కలిగిందా? ప్రతీకారమా యీమూగనోము. నాపై పరోక్షంగా కసి తీర్చుకొనేందుకు పగా ప్రాయశ్చిత్తమా నాకు? తిరుగులేని దండనా? శిక్షా? అసలామెకు నాయెడ యిష్టంలేదా? గుప్తమయిన ప్రేమలేదా? అనురాగం లేదా? మరి అయితే అంత ఆనందం ఎట్లా అనుభవించింది? నిజంగా కోపం వచ్చిందా? ఉలుకు కలిగిందా? మొదలయిన ఆలోచనలతో బండీ వెడుతున్నా మామయ్య ఏదో లొడా లొడా వాగుతున్నా నా మనస్సు కలవరంగా వుంది. అవును ప్రొద్దుటి నుంచి సుశీ పలుకే బంగారమయినట్లు నూటే

వరహా అయినట్లు మాట్లాడటం మానేసింది. కాదు శత్రుత్వం ... నే మానివేసిందనే చెప్పాలి. ఒకసారి ఎవరూ ఇంట్లో లేనప్పుడు కాఫీ యివ్వటానికి గదిలోకి వస్తే "సుశీ! మళ్ళీ ఎన్నాళ్ళకో ఆఖరిముద్దు యివ్వవూ?" అని సమీపిస్తే కోపంగా కొరకొరా చూసి చర్రున దూసుకుపోయింది. ఆ నేత్రాలలో జ్వలితంగా వెలుగుతున్న కోపపు వహ్ని కణాలే కాకుండా బలవత్తరమయిన ప్రతీకారవాంఛ, మనోవేదన ప్రతిఫలిస్తున్నాయి. నా మనస్సంతా వ్యాకులంగా వేదనగావుంది. నేనేమీ మాట్లాడలా గుండెదించుకుపోయింది. ఉత్సాహం, జీవత్వం నాలో జారిపోజొచ్చాయి.

బండి స్టేషనుచేరింది. మామయ్య టికెట్లూ అవి కొని రైల్లో యెక్కాడు. సుశీని కూడా మగవాళ్ళ పెట్టెలో కూర్చోపెడుతుంటే "మామయ్యా! సుశీలను ఆడవాళ్ళపెట్టెలో యెక్కించు టి. సి. చూసినా రద్దీ యెక్కువైనా బాగుండదు" అన్నా. "అవునురా ఎక్కించిరా" అని పెట్టె బెడ్డింగ్ సర్దటం మొదలుపెట్టాడు. నేను ఆడవాళ్ళ పెట్టె వెతికి యెక్కమన్నా. మాట్లాడకుండా యెక్కింది. ఆ పెట్టెలోకి యింకా జనం రాలా. సుశీల యింకా యిద్దరుమాత్రం వున్నారు. ఏవేవో విషయాలు మాట్లాడాలని వేదనాశకలమై కలవరమై పోతున్న మనస్సు శాంతింపచేసి సుశీలతో సంతోషంగా సంభాషించాలని వుంది. కాని మాట పెగలటల్లా. ఏదో హృదయాన్ని గుంజుతోంది. అవ్యక్తమయిన భావం మెలికలు తిరిగి మనస్సీమను కలవరపెడుతోంది. మాట నాలిక చివరకు వస్తోంది కాని బయటకు పెగలటల్లా.

రైలు కదిలే టైమయింది. ఇంజను తగులుకొని పొగని రింగురింగులుగా వదులుతోంది. పోర్టరు గంటకొట్టాడు. గబగబా ఫలహారాల దుకాణాల దగ్గరకెళ్ళి సవాశేరు జీడిపప్పు పాకం కొని పొట్లం కట్టించి పరుగెత్తికొచ్చి సుశీ చేతిలోపెట్టి "తిను" అన్నా. గార్డు విజిలువేశాడు బండి కదిలింది. ఆఖరిసారిగా ఆమె వంక చూశా వెళ్ళివస్తానన్నట్లు. అంత వరకు తల వంచుకొని కూర్చున్నదల్లా పైకి యెత్తి నాకళ్ళలోకి జాలిగా చూసింది అంతే. అదే తుదిమాట వీడ్కోలు. రైలు వేగం హెచ్చించి స్టేషను దాటింది.

కాని సుశీల చూపులు యింకా నైశిత్యముతో నావంకే చూస్తున్నట్లున్నాయి ఆ దృష్టులు నా గుండెలో తుపాకీగుండ్లువలె దూసుకుపోయాయి. ఆ దృక్కుల్లో జాలి, నిస్సహాయత, అబలత్వం ముద్దకట్టినాయి. అవును ఆమె జీవితభాండంలో మధువును దోచేశా. ద్రోహిని. పశుత్వానికి బలిపడ్డది. స్త్రీని అట్లా పుట్టించాడు భగవంతుడు అబలగా పురుషుని చేతికీలుబొమ్మగా. ఆమెఅధఃపాతాళానికి పతితురాలైనా ఔన్నత్యస్థాయిని పొంది జాతికి అలంకారప్రాయమై కీర్తిని వెలుగొందింపచేసినా భారం, బాధ్యతలు కొంతవరకు పురుషుడు పాలు పంచుకోవలసిందే. సంస్కారం ఎంత ఉత్తమమైనదైనా దానిని మెరుగులుదిద్ది సత్పథంలోకి త్రిప్పి జాతికి మణిదీపాలుగా ఒనర్చే దృఢతరభారం మానవునిపై వుంది. కీర్తితెచ్చినా, అపకీర్తితెచ్చినా పురుషులే. ఎందుకంటే స్త్రీ అనాదిగా పురుషుని అహంకృతికి, పశుత్వానికి, అధికారానికి మడుగులొత్తే దాసీగా బానిసగా తయారయింది. వాళ్లు ఏమాటన్నా ఎవరూ గ్రహించలేరు. కాని అపకీర్తిమాత్రం లోకులందరికీ వినిపిస్తుంది. ఈవిధమైన ఆలోచనలతో ఇంటిముఖం పట్టా కాళ్ళీడ్చుకుంటూ.


## కా మ ధే ను

అతి సంభోగంవల్లనూ, హస్తప్రయోగాది దురభ్యాసంవల్లనూ, అధికమైన ఉష్ణంవల్లనూ వీర్యం పలచనై సంభోగ సుఖానికి దూరమై కాంతలను తృప్తిపరచలేకుందురు. శీఘ్రస్కలనం, స్వప్నస్కలనం మున్నగు రోగములచే వారు పీడితులగుచుందురు. అట్టివారికి వరప్రసాదంగా ఈ మందు తయారుచేయబడినది. ఇది విలువైన మలయాళ మూలికలతో ప్రాచీనాయుర్వేదపద్ధతిని శాస్త్రీయంగా తయారైన గొప్పమందు.

వ్యాధిగ్రస్తులేకాక ఎట్టి వ్యాధిలేనివారుకూడ దీనినిసేవిస్తే దేహాన్ని బలపరచి రసాయనంగా పనిచేయును.

**దీనిని స్త్రీ పురుషులు నిరభ్యంతరముగా వాడవచ్చును. మందు మంచి రుచిగావుండును. పథ్యము లేదు.**

వీర్యనష్టం, ఋతుదోషం, నరముల నిస్సత్తువ, సెగరోగం, మూత్రదోషం మొదలయిన వ్యాధులకు ఈ మందు పెట్టింది పేరు. మూత్రముతోపోవు శుక్రమును, మేహదుర్నీరును, మేహవ్యాధిని, మేహదురదను, మూగతీటను, జననేంద్రియ సంబంధమైన రుగ్మతలను, జననేంద్రియం సన్నబడుట, చిక్కిపోవుట, లేపనశక్తి తగ్గివుండుట, స్వప్నస్కలనం, హస్తప్రయోగాదులచే వీర్యం పలుచబడివుండుట, మధుమేహం, నిద్రలేమి, ధాతు దృఢీకరణం లేకుండుట, స్త్రీల ఆర్తవదోషాలు, గనేరియా, నరముల నిస్సత్తువ మున్నగు వ్యాధులను ఇది తప్పక కుదుర్చును. మేహకాక, మూలకాక, గుండెదడ, వెన్నునొప్పి, దగ్గు, కాసము మున్నగు బాధలను నివారణచేయును. నరములకు బలముకూర్చి సంభోగశక్తిని పెంపొందించును.

ఆకలిలేమి, మలబద్ధకం, నీరుకుట్టు, మర్మాయవములో కురుపులు, నడుమునొప్పి, కాళ్లుచేతులు తీట, తెలుపు వ్యాధి, తలత్రిప్పుట, జ్ఞాపకశక్తి తగ్గుట మొదలైన బాధలను నివారించి బలాన్ని, ఆరోగ్యాన్ని, దేహకాంతిని యిచ్చి యెంతో మేలుచేయును. శీఘ్రంగా 'ముసలితనం రాకుండా చేస్తుంది. అకాలంలో తల నెరియడాన్ని తగ్గించును. పుత్రసంతాన భాగ్యాన్ని కలిగించును. స్త్రీలకు పాలు పడచేయును.

డబ్బి 1-కి రు. **3—0—0**

**ధనలక్ష్మి అండ్ కో., — సౌకార్‌పేట, మద్రాసు-1.**